ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం యువత చురుగ్గా కృషి చేయాలని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు.

2. లోక్‌సభ, అసెంబ్లీ ఉపఎన్నికలకు బుధవారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

3. 2029 నాటికి మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు.

4. బీహార్, మధ్యప్రదేశ్, తూర్పు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, ఈశాన్య భారత ప్రాంతాలలో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**VP-YOUTH**

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం యువత చురుగ్గా కృషి చేయాలని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. గువాహటీ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... విద్యాసంస్థల విలువ - ర్యాంకింగ్‌లలో కాకుండా సమాజంలో తెచ్చే మార్పులోనే ఉంటుందన్నారు. అస్సామీ-తమిళ భాషల మధ్య సాంస్కృతిక, సాహిత్య మార్పిడిని పెంచాలని సూచిస్తూ, ఉన్నత విద్యలో ఆవిష్కరణల అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన 110 కోట్ల రూపాయల విలువైన మౌలిక వసతుల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడంతో

పాటు, ‘ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్’, ‘చంద్ర కాంత అభిధాన్’, ‘భూపేన్ హజారికా’ పుస్తకాలను ఆవిష్కరించారు. విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రమాణం చేయించారు.

NSD

**EC-BYPOLL**

అస్సాంలోని నగావ్ లోక్‌సభ స్థానానికి ఉపఎన్నికను కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు ప్రకటించింది. దీంతో పాటు తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో రెండేసి స్థానాలకు, పుదుచ్చేరిలో ఒక స్థానానికి శాసనసభ ఉపఎన్నికలను కూడా ప్రకటించింది. తమిళనాడులోని మదురాంతకం, ధరాపురం స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లోని రేజినగర్, నందిగ్రామ్ స్థానాలు, పుదుచ్చేరిలోని తట్టంచావడి అసెంబ్లీ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయని కమిషన్ తెలిపింది. లోక్‌సభ, అసెంబ్లీ ఉపఎన్నికల నోటిఫికేషన్ బుధవారం విడుదల కానుంది. ఈనెల 16వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అక్టోబర్ 6న పోలింగ్ జరగనుండగా, 9న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

NSD

**GOYAL-MACHTECH EXPO**

భారతదేశం 'ప్రపంచ ఫార్మసీ' స్థానాన్ని బలపరుచుకుంటూ గ్లోబల్ హెల్త్‌కేర్ కేంద్రంగా ఎదగాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో 'ఫార్మా మ్యాక్ టెక్, ల్యాబ్‌నెక్స్ట్ ఎక్స్‌పో 2026'ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి.. . వైద్య పరికరాలు, టెలిమెడిసిన్, ఆవిష్కరణలు, ఆత్మనిర్భరత, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెడ్‌టెక్ రంగంలో స్టార్టప్ ఇంక్యుబేషన్, పేటెంట్ చట్టాలు, మేధోసంపత్తి వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సాంకేతిక భాగస్వామ్యాలు, ఉమ్మడి వ్యాపారాల ద్వారా స్వయంసమృద్ధి సాధించి, దేశ పౌరులకే కాకుండా ప్రపంచవ్యాప్తంగా నాణ్యమైన ఆరోగ్య, వెల్నెస్ సేవలను అందించే స్థాయికి భారత్ ఎదగాలని అన్నారు.

బైట్ ... పీయూష్ గోయల్, మంత్రి

NSD

**SHIVRAJ-KVK REVIEW MEET**

వ్యవసాయ సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ ఉపాధికి కృషి విజ్ఞాన కేంద్రాలు కేంద్ర బిందువుగా మారాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. న్యూఢిల్లీలో కృషి విజ్ఞాన కేంద్రాలను బలోపేతం చేయడంపై ఈరోజు సమీక్ష నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... 2027 మార్చి నాటికి 300 KVKల మౌలిక వసతులను ఆధునీకరించాలని, డిసెంబర్ 2028 నాటికి అన్ని కేంద్రాల్లో 'ఇంక్యుబేషన్-కమ్-స్కిల్ సెంటర్లు' ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. కేంద్ర-రాష్ట్రాల సమన్వయం, సిబ్బంది ఖాళీల భర్తీ, నిధుల మద్దతు ద్వారానే ఇది సాధ్యమవుతుందని అన్నారు. ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన అమలుకు రాష్ట్రాలు తగిన ఆర్థిక సహాయం అందించాలని శివరాజ్ సింగ్ చౌహాన్ విజ్ఞప్తి చేశారు.

NSD

**REV.AMIT SHAH GOA VISIT**

2029 నాటికి మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. గోవా, తలైగామ్ లోని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఒక కార్యక్రమంలో గోవా పోలీసులకు ప్రతిష్టాత్మక 'ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్' పురస్కారాన్ని అమిత్ షా అందజేశారు. సైబర్ నేరాల బాధితుల కోసం 12 భాషల్లో పనిచేసే ఏఐ, వాయిస్ అసిస్టెంట్‌ను 1930 హెల్ప్ లైన్ ను కూడా ప్రారంభించారు. అత్యవసర స్పందన సమయం తగ్గినందుకు, శిక్షల శాతం పెరిగినందుకు గోవా పోలీసుల సేవలను మంత్రి ప్రశంసించారు.

**BYTE ... AMIT SHAH**

అంతకుముందు, పనజీలో జరిగిన 28వ పశ్చిమ మండలి సమావేశానికి అమిత్ షా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గోవా సీఎం ప్రమోద్ సావంత్, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, తదితరులు పాల్గొన్నారు.

NSD

**ISRO-PRIVATISATION**

ఇస్రో ప్రభుత్వ సంస్థేనని, ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ అన్నారు. బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన... నూతన అంతరిక్ష విధానం కింద కార్యకలాపాలను విస్తరించేందుకు మాత్రమే ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేస్తున్నామని, ఇస్రో ప్రాధాన్యత పెరిగిందని, ప్రభుత్వ బడ్జెట్ నిధులు సరిపోతాయని తెలిపారు.

బైట్ ... ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్

ఇన్-స్పేస్ ఛైర్మన్ పవన్ గోయెంకా మాట్లాడుతూ... ఇస్రోలో శాస్త్రవేత్తల నిష్క్రమణ సాధారణ పరిమితిలోనే ఉందని, సంస్థ కార్యకలాపాలు మరింత విస్తరిస్తున్నాయని అన్నారు.

NSD

**EVE NGT-CLEAN AIR DAY**

పరిశుభ్రమైన గాలి ప్రాథమిక అవసరమని, అది పర్యావరణ సదుపాయం కాదని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఛైర్మన్ జస్టిస్ ప్రకాష్ శ్రీవాస్తవ అన్నారు. ఈరోజు 'అంతర్జాతీయ స్వచ్ఛమైన గాలి దినోత్సవం' సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన 'స్వచ్ఛ వాయు దివస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గాలి కాలుష్యానికి సరిహద్దులు లేవని, వాహనాలు, పరిశ్రమలు, నిర్మాణ వ్యర్థాలు దీనికి ప్రధాన కారణాలని పేర్కొంటూ వీటి నివారణకు అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం కింద ఉత్తమ ప్రతిభ కనబరిచిన నగరాలకు స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ అవార్డులను అందించారు. సరైన ప్రణాళిక, క్షేత్రస్థాయి అమలుతో పరిపూర్ణ వాయు నాణ్యత సాధ్యమేనని ఆయన అన్నారు.

NSD

**PM-MAHA GFF 2026**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ముంబైలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ ను ప్రారంభిస్తారు. డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సమ్మేళనంలో భారతదేశ నాయకత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం. ప్రపంచవ్యాప్తంగా పౌరులు, సంస్థలు, ఆర్థిక వ్యవస్థలకు విశ్వసనీయ, సమ్మేళిత, ఆర్థిక, క్వాంటమ్ టెక్నాలజీలు, ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయనే అంశాలపై ఈ సదస్సులో దృష్టి సారిస్తారు.

NSD

**DAY IMD WEATHER**

బీహార్, మధ్యప్రదేశ్, తూర్పు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, ఈశాన్య భారత ప్రాంతాలలో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు రాష్ట్రాల్లో రేపటి వరకు ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో పుదుచ్చేరి, కారైకాల్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, గంగానది తీర పశ్చిమ బెంగాల్, అండమాన్ నికోబార్ దీవులలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా, కోస్తాంధ్ర, కేరళ, మాహే ప్రాంతాల్లో రేపటి వరకు వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుందని తెలిపింది.

NSD

**PARA-ARCHERY**

అహ్మదాబాద్‌లో జరుగుతున్న 'వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్' మూడో దశలో, ఈరోజు ప్రపంచ ఛాంపియన్ శీతల్ దేవి - మహిళల కాంపౌండ్ విలువిద్య వ్యక్తిగత విభాగంలో ఫైనల్‌కు దూసుకెళ్లి భారత్‌కు పతకాన్ని ఖాయం చేశారు. పూర్తిగా భారతీయుల మధ్యే జరిగిన సెమీఫైనల్‌లో, జమ్మూకు చెందిన శీతల్ దేవి, సరితపై 145-143 తేడాతో విజయం సాధించి స్వర్ణ పతక పోరుకు అర్హత సాధించింది. ఫైనల్‌లో ఆమె కజకిస్తాన్‌కు చెందిన ఐజాదా సీదాన్‌తో పోటీ పడతారు. మరోవైపు కాంస్య పతక పోరులో చైనాకు చెందిన వాంగ్ హుయ్‌టింగ్‌తో సరిత తలపడతారు. దీంతో భారత్‌కు మరో పతకం అందించే అవకాశం ఉంది.

NSD

**BISHAL::JATIN DP-I 07.09.2026**
**VP-YOUTH**

Vice President of India C P Radhakrishnan today called upon the youth to take a firm stand against drug abuse and contribute actively towards building a drug-free society. Addressing students at a programme held at Gauhati University in Guwahati, the Vice President urged the younger generation to remain committed to the fight against drugs. He also administered a pledge to those present to work towards creating a drug-free society. Mr. Radhakrishnan said that the value of an educational institution lies not merely in rankings, but in its ability to transform society. He lauded Gauhati University for its contribution to the development of

human resources in the fields of education, literature, science and intellectual pursuits. Appreciating the University's initiative of translating Tamil literary works into Assamese, the Vice President said he would encourage universities in Tamil Nadu to undertake the translation of Assamese books into Tamil, thereby strengthening cultural and linguistic exchanges between the two regions. The Vice President also stressed the need to make higher education more innovative and responsive to the changing needs of society. On his arrival at the venue, Mr. Radhakrishnan was accorded a ceremonial welcome by members of the NCC and NSS. During the programme, he formally released three books - Integrated Development: The Role of the North Eastern Council, Chandra Kanta Abhidhan (Fifth Edition), and Bhupen Hazarika: Hundred Years of a Wandering Song. The Vice President also laid the foundation stone for infrastructure development projects worth ₹110 crore at Gauhati University.

**<><><>RAKESH DOLEY/GUWAHATI/MAIL/1328 HRS**

**BISHAL DP-I 07.09.2026**

**DAY IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Bihar, Madhya Pradesh, Eastern Uttar Pradesh, Uttarakhand, West Bengal and parts of North East India till tomorrow. The Met Department said that thunderstorms and lightning conditions will continue over Andhra Pradesh, Jharkhand, Odisha, Chhattisgarh, and Tamil Nadu till tomorrow. Similar weather conditions are also expected over Puducherry, Karaikal, Vidarbha, Chhattisgarh, Gangetic West Bengal and Andaman and Nicobar Islands during the next two days. Meanwhile, hot and humid weather conditions are expected over Coastal Andhra Pradesh, Kerala and Mahe till tomorrow. The Weather Agency further predicted a spell of light rainfall at a few places of Delhi during the evening today.

**<><>SAMARTH/ANUPAM/1233 HRS**

**SANJIO EP-I 07.09.2026**

**EC-BYPOLL**

The Election Commission today announced by-poll to Nagaon Lok Sabha seat in Assam. It has also announced assembly bypolls for two seats each in Tamil Nadu and West Bengal and one seat in Puducherry. The Commisson said, Madurantakam and Dharapuram seats in Tamil Nadu,

Rejinagar and Nandigram seats in West Bengal and Thattanchavady Assembly seat in Puducherry will go to the poll. Notification for the for the Lok Sabha and Assembly Bypoll will be issued on Wednesday. Nominations can be filed till 16th of this month. Polling will be held 6th October and counting of votes will be take place on 9th of next month.

**<><>ANUPAM/ANAND/1751**

**SANJIO::SWATI EP-I 7.09.2026**

**REV.AMIT SHAH GOA VISIT**

Union Home Minister Amit Shah today presented the prestigious President's Police Colour to the Goa Police at a ceremony held at the Dr. Shyama Prasad Mukherjee Indoor Stadium in Taleigao, Goa. Mr. Shah also launched an AI-based voice assistant for the 1930 cyber-fraud helpline, supporting 12 languages to provide quick assistance to citizens and tourists. Addressing the gathering, Mr. Shah praised the Goa Police for its service, professionalism, courage and discipline. He said the force has played an important role in maintaining internal security, protecting the coastline and safeguarding Goa's tourism and economy. He also paid tribute to police personnel who lost their lives in the line of duty. Mr. Shah highlighted the reduction in emergency response time through the 112 helpline, from 18 minutes to 8 minutes, and appreciated the Goa Police's improved conviction rate.

**(S/B AMIT SHAH)**

The Home Minister urged the force to take the lead in combating narcotics and work towards eliminating the menace by 2029. Mr. Shah also highlighted India's 7.8 per cent GDP growth in the first quarter and its growing role in disaster relief and capacity building globally. Goa Chief Minister Pramod Sawant, DGP Alok Kumar, Union Minister of State for New and Renewable Energy Shripad Naik, senior police officers and other dignitaries were present at the event. Earlier in the day, Home Minister Amit Shah chaired 28th meeting of the Western Zonal Council in Panaji. The meeting focused on issues involving the Centre and the member States, with emphasis on matters that require coordination and joint action. Goa Chief Minsiter Pramod Sawant, Gujarat Chief Minsiter Bhupendra Patel and Maharashtra Chief Minsiter Devendra Fadnavis were among those who attended the meeting.

<><><>**NIKHIL UPADHYAY/GOA/MAIL/1730**

**SANJIO EP-I 07.09.2026**

**EVE NGT-CLEAN AIR DAY**

National Green Tribunal (NGT) Chairperson Justice Prakash Shrivastava has said clean air is a fundamental need and not an environmental luxury. Justice Shrivastava made these remarks while addressing the gathering of the Swachh Vayu Diwas programme on the occasion of International Day of Clean Air for Blue Skies in New Delhi today. He said that clean air plays an important role in maintaining the quality of life. NGT Chairperson said the objective should be to ensure that children can play outdoors without fear of air pollution and elderly people can go for morning walks without health concerns. Mr Shrivastava said air pollution does not recognise boundaries and has multiple sources, including vehicular, industrial and construction and demolition waste pollution. He called for concerted efforts by all stakeholders to address the problem. Justice Shrivastava also appreciated the efforts of Central and State Governments under the National Clean Air Programme.

**BYTE - Justice Prakash Shrivastava - IN GNR MAIL**

5th Swachh Vayu Sarvekshan Awards were also presented in the best performing cities and wards for their efforts towards improving air quality under the National Clean Air Programme. Mr Shrivastava said awardees have shown that clean air is not an aspiration but a practical goal that can be achieved with proper planning and ground level implementation. <><><>**NISHA/SAKLEN/1724 HRS**

**SANJIO::SWATI EP-I 07.09.2026**

**ISRO-PRIVATISATION**

The ISRO Chairman V Narayanan has refuted reports of ISRO being privatised. Speaking to media persons on the sidelines of an expo organised by CII in Bengaluru today, the ISRO chief said that ISRO is a government organisation and there is no question of privatisation. However he added that according to the mandate given by the Government and in line with the new space policy, the private sector is involved in the space programme with a motive to scale up operations. Responding to the allegations related to limited role and budget for ISRO, the Chairman made it clear that ISRO role has increased manifold and the Government allocation is sufficient to meet their demands.

**(BYTE OF ISRO CHAIRMAN V NARAYANAN)**

Addressing media persons the Chairman of Inspace, Pawan Goenka

made it clear that retrition of Scientists in ISRO is not abnormal and the activities of ISRO are expanding today.

**(BYTE OF INSPACE CHAIRMAN PAWAN GOENKA )**

**<><><>SUDHINDRA/KARNATAKA/MAIL/1722**

**SANJIO::SWATI EP-I 07.09.2026**

**PM-MAHA GFF 2026**

Prime Minister Narendra Modi will inaugurate and address the Global Fintech Fest - GFF 2026 in Mumbai tomorrow evening. The theme of GFF 2026, one of the world's largest and most influential annual fintech conferences, is "Potential to Impact: Agentic AI, Tokenisation, Quantum - Trusted, Connected, Global Systems for Inclusive Finance". According to an official press release, GFF 2026 seeks to build on India's leadership in digital payments and financial inclusion and move from potential to impact. The discussions will focus on how AI, programmable finance, quantum technologies and other critical and emerging technologies can create trusted, inclusive and measurable outcomes for citizens, enterprises and economies globally. Since 2020, Global Fintech Fest has emerged as a leadership platform, bringing together policymakers, regulators, central banks, financial institutions, fintechs, technology companies, investors, academia and other global stakeholders to discuss and shape the future of finance. The seventh edition will run till 11th September 2026 in Mumbai.

**<><><>C PRARTHNA/NISHA MOHAN RANEY/MUMBAI/MAIL/1549**

**SANJIO EP-I 07.09.2026**

**SHIVRAJ-KVK REVIEW MEET**

Union Minister for Agriculture and Farmers' Welfare Shivraj Singh Chouhan today chaired a meeting in New Delhi to review the Action Plan for strengthening Krishi Vigyan Kendras (KVKs) through enhanced participation of States. Discussions focused on the action point of upgrading the infrastructure and logistics of 300 prioritized KVKs by March 2027. During the meeting, Mr Chouhan emphasized the need for active participation and timely support from State Governments to achieve the target within the stipulated time frame. The Minister emphasized that the transformation of KVKs requires strong Centre-State convergence, timely financial support, modern infrastructure, adequate manpower and effective implementation of district-specific action plans. He stressed the importance

of ensuring that KVKs are equipped with the necessary infrastructure, human resources and institutional support to effectively serve the farming community and respond to emerging challenges in agriculture. The deliberations underscored the need for States and Union Territories to strengthen convergence with the Centre and other stakeholders so that KVKs emerge as effective platforms for agricultural technology dissemination, skill development, innovation and rural entrepreneurship. States were urged to undertake timely recruitment against vacancies to ensure adequate manpower for the effective functioning of KVKs and delivery of their mandated activities. The discussion also covered the action point of establishing Incubation-cum-Skill Centres in all KVKs by December 2028. Under the initiative, KVKs are being mapped with agro-based enterprises, technical partner institutions and district-specific agricultural opportunities.

The meeting also highlighted the role of KVKs in supporting the Pradhan Mantri Dhan-Dhaanya Krishi Yojana (PM DDKY). States were requested to provide adequate funding support to KVKs for implementing their mandated activities as well as district-specific action plans under PM DDKY.

**<><>RISHU/ANAND/1653 HRS**

**SANJIO EP-I 07.09.2026**

**GOYAL-MACHTECH EXPO**

Union Commerce and Industry Minister Piyush Goyal today called for India to build on its position as the pharmacy of the world and emerge as a global medical and healthcare destination. Addressing the inauguration of Pharma Mach Tech and Labnext Expo 2026 in New Delhi, Mr Goyal highlighted the growing importance of healthcare beyond treatment, encompassing prevention, wellness, caregiving, medical devices, telemedicine, teleconsultation, innovation and research and development for newer drugs and modern equipment. The Minister also urged the industry to utilise the opportunities arising from India’s free trade agreements. Mr Goyal called upon stakeholders to participate in the country’s development journey and work towards ensuring access to quality education, healthcare and opportunities for all. He said that the medical and pharmaceutical machinery, consumables and related sectors represent a growing field with significant potential to create crores of jobs,

thousands of business opportunities and lakhs of new startups, particularly in the medtech field.

**BYTE-PIYUSH GOYAL**

The Minister also called for strengthening the startup incubation ecosystem for medtech, medical equipment and consumables, along with improvements in design, copyrights, patent laws and the intellectual property ecosystem. Emphasising the need for self-reliance in research, medicines and medical equipment, Mr Goyal called for technology partnerships, stronger buyer-seller relationships and joint ventures to advance self-reliance in the sector. The Minister said India should aim not only to provide high-quality healthcare to every Indian but also to provide wellness and healthcare services to the world from India.

**BYTE-PIYUSH GOYAL**

**<><>RISHU/AKSHIT/1656 HRS**

**SANJIO EP-II 07.09.2026**

**PARA-ARCHERY**

Reigning world champion Sheetal Devi has confirmed a medal for India by storming into the women's compound individual final on the third day of the stage three of World Archery Para Series in Ahmedabad today.

In an all-Indian semifinal, the armless archer from Jammu defeated Sarita 145-143 to book her place in the gold medal clash. She will face Aizada Seidan of Kazakhstan in the final. Sarita will also have another opportunity to add to India's medal tally when she will take on Wang Huiting of China in the bronze medal match.

The women's compound event thus gave India one confirmed medal and another still in the hunt, with world number one Sheetal eyeing the top podium finish.

In the W1 women's section, second-seeded Indian Swati Chaudhary set to fight for the bronze medal. Swati lost to sixth seed Liu Jing of China 1-7.

In the compound Men's section, reigning world champion and world number one Toman Kumar lost to top seed Ken Swagumilang of Indonesia 146-144 in the semifinal. He will fight for the bronze medal against Abbas Kahdim of Iraq.

However, India's campaign ended in the W1 men's section after fifth seed Adil Mohamed Nazir Ansari and ninth seed Nurudin lost their

respective quarterfinal matches. Athletes classified as W1 usually have an impairment in the top and bottom halves of their bodies, torso and at least three limbs and some W1 athletes have an assistant to help them load the bow.

**<><><>SWATI/PTI/1557**